# వరంగల్ నగరపాలక సంస్థ

## కౌన్సిల్ ప్రియాంబులు

**ఆర్.ఓ.సి. నెం. ఇ3/ 18036/2014**

**విషయము÷** ఇంజనీరింగ్ విభాగము - వరంగల్ నగరపాలక సంస్థ - నీటి సరఫరా వినియోగ ఛార్జీల పెంపుదల గురించి - కౌన్సిల్ ప్రస్తావన - ఆమోదము నిమిత్తము.

**ఆన్వయము÷** కౌన్సిల్ రిజల్యూషన్ నెం. 69 -2002

&&&

పై తీర్మానము నెం. 69/2002 నందు, పెరిగిన నీటిసరఫరా నిర్వహణ దాదాపు ప్రతి సంవత్సరమునకు రూ॥2.50 కోట్లు అగుచున్నందున, సదరు పెరిగిన వ్యయమును దృష్టియందుంచుకొని గృహావసరముల నీటి సరఫరా నిమిత్తము వసూలు చేయుచున్న నెలసరి మొత్తమును రూ॥60/- రూపాయిల నుండి రూ॥100/- లకు పెంచుటకు తీర్మానముతో పాటు కుళాయి డోనేషను రూ॥6000/- నుండి రూ॥7000/- లకు దివి. 01-06-2002 నుండి పెంచడమైనది. మరియు నేటి వరకు ఎటువంటి హెచ్చింపు చేయబడలేదు.

ఇందుమూలముగా, ప్రస్తుత త్రాగు నీటి సరఫరా ఉత్పత్తి చేయుటకు గాను విధ్యుత్తు చార్జీలు, రసాయనాల ఛార్జీలు మరియు సంబంధిత ఉద్యోగుల జీతభత్యములను అంచనా వేయగా సంవత్సరమునకు రూ॥1322 లక్షలుగా నమోదు కాబడినది. ప్రస్తుతము పెరిగిన ఉత్పత్తి చార్జీలను దృష్టియందుంచుకొని నీటి సరఫరా చార్జీలను వరంగల్ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి గృహమునకు రూ॥100/-ల నుండి రూ॥150/- లకు మరియు నల్లా డోనేషన్ డిపాజిట్టు రూ॥10,000/-లు వసూలు చేయుటకు ప్రతిపాదనలు ప్రతిపాదించడమైనది. ఇటీవల వరంగల్ నగరపాలక సంస్థలో విలీనమయిన (42) గ్రామాములలో ప్రస్తుతము కుళాయికి నెలకు రూ॥30/-లు మరియు రూ॥40/-లు వివిధ రకాలుగా వసూలు చేయుచున్నందున ప్రతి కుళాయికి నెలకు రూ॥60/-లు నీటి చార్జీలు వసూలు చేయుటకు ప్రతిపాదనలు ప్రతిపాదించడమైనది.

పైన చూపబడిన విధముగా వరంగల్ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న కుళాయి చార్జీలు రూ॥100 నుండి రూ॥150/-లు మరియు కొత్త నల్లా మంజూరీ కొరకు డోనేషన్ రూ॥10,000/- వసూలు చేయుటకు మరి ఇటీవల (42) గ్రామములు వరంగల్ నగరపాలక సంస్థలో విలీనమయిన వాటిలో నెలకు నీటి చార్జీలు రూ॥6 దివి.01-10-2014 నుండి వసూలు చేయుటకు ఆమోద నిమిత్తము యిట్టి అంశమును కౌన్సిల్ ము ప్రవేశపరచనైనది.

16/9/14

కమిషనర్,

వరంగల్ నగరపాలక సంస్థ

17/9/14